TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేష నేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 71 | శనివారం 11 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00


# 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు

**2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని సీఎం జోస్యం**

**అప్పటికీ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని వెల్లడి**

**పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 25కు పెరుగుతాయని వివరణ**

**జరగబోయే కురుక్షేత్రంలో గెలిచేది మేమే బీఆర్ఎస్‌కు సవాల్**

**కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తే గ్రామాలు కొట్టుకుపోతాయని వెల్లడి**



2028 డిసెంబర్‌లో ఎన్నికలు జరగవని, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. అప్పటికీ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు, పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 25కు పెరుగుతాయని అన్నారు. 182 స్థానాల్లో కనీసం 117 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచి రెండోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని తాము ముందే చెప్పి చేసి చూపించామని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో శుక్రవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బీఆర్ఎస్, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.






### కరూర్ తొక్కిసలాట ఘటన..
## సీఎం విజయ్ సంచలన కామెంట్లు..

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ కరూర్‌లో పర్యటించారు. తొక్కిసలాట ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబీకులకు ఉద్యోగ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ మాట్లాడుతూ.. కరూర్ ఘటన తనను ఎంతో బాధించిందని అన్నారు. ఈ ఘటనను డీఎంకే పార్టీ రాజకీయం చేసిందంటూ మండిపడ్డారు.




### సుప్రీంకోర్టులో ఊహించని ఘటన..
## న్యాయమూర్తులపై ఆగ్రహించిన పిటిషనర్..

సుప్రీంకోర్టులో ఇవాళ (శుక్రవారం) అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఓ కేసు విచారణ సందర్భంగా పిటిషనర్ న్యాయమూర్తులపై తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డాడు. దీంతో కోర్టు హాలులో ఒక్కసారిగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం నిందితుడు చేతిలో ఉన్న కేసు పత్రాల కట్టను న్యాయమూర్తుల డయాస్ వైపు విసిరేయడంతో భద్రతా అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు.

### నాలుగు దశాబ్దాల తర్వాత
## సరికొత్త చరిత్ర..

**న్యూజిలాండ్‌లో అడుగుపెట్టిన ప్రధాని మోదీ!**



భారత విదేశాంగ విధానంలో మరో కీలక అధ్యాయం మొదలైంది. ఆస్ట్రేలియాలో అత్యంత విజయవంతమైన పర్యటనను ముగించుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ.. ఇవాళ (శుక్రవారం) న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ నగరానికి చేరుకున్నారు. గత నాలుగు దశాబ్దాలలో ఒక భారత ప్రధాని న్యూజిలాండ్‌లో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ ఈ పర్యటనకు విచ్చేశారు. విమానాశ్రయానికి చేరుకున్న మోదీకి పీఎం లక్సన్ ఆత్మీయంగా కౌగిలించుకుని సాదర స్వాగతం పలికారు.

### కాంగ్రెస్ నేతలకు
## కంటి పరీక్షలు చేయించాలి



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ఎంఐఎం పార్టీని లక్ష్యంగా చేసుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు విమర్శలు చేశారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన ఫాతిమా మహిళా కళాశాల.. సకలం చెరువు పరిధిలో ఉందని బండి సంజయ్ మరోసారి ఆరోపించారు.


వార్త 2లో





### డిసెంబర్‌లో స్వదేశానికి
## వెళతాను.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని హసీనా

డిసెంబర్‌లో తాను స్వదేశానికి తిరిగెళ్లాలని అనుకుంటున్నట్టు బంగ్లాదేశ్ మాజీ ప్రధాని, ఆవామీ లీగ్ అధినేత్రి షేక్ హసీనా తాజాగా తెలిపారు.

## హరీశ్ కాంగ్రెస్‌లోకి వస్తానంటే చర్చిస్తాం: మహేశ్ కుమార్

మూడు నెలలు నీటిపారుదల మంత్రిగా అవకాశం ఇస్తే నీటి సమస్యను పరిష్కరించి చూపిస్తానంటూ బీఆర్ఎస్ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు.




## కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసిన బీఆర్ఎస్ నేతల బృందం..

**ఢిల్లీ:**

కేంద్ర ఎన్నికల సంఘాన్ని(ఈసీఐ) బీఆర్ఎస్ నేతల బృందం కలిసింది. ఇవాళ (శుక్రవారం) ఢిల్లీకి చేరుకున్న నేతలంతా సర్( ప్రక్రియపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణలో డబుల్, డూప్లికేట్ ఓట్ల తొలగింపు వంటి అంశాలను ఈసీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈసీఐని కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి సోమా భరత్ ఉన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఓటర్ జాబితాలో ఉన్న డబుల్, డూప్లికేట్ ఓట్లను గుర్తించి వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. అలాగే ఓటర్ గుర్తింపు కార్డును ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా నకిలీ, డూప్లికేట్ ఓట్ల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సూచించారు. అదే సమయంలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపైనా పలు సూచనలు చేసినట్లు బీఆర్ఎస్ నేతలు వెల్లడించారు.

# పదవీ విరమణ పొందిన హోంగార్డు వెంకటాచారికి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘన సన్మానం ... ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ, జులై 10 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

నల్గొండ జిల్లా పోలీస్ శాఖలో హోంగార్డుగా సుమారు 30 సంవత్సరాల పాటు అంకితభావంతో సేవలందించి పదవీ విరమణ పొందుతున్న హోంగార్డు వెంకటాచారికి శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్, వెంకటాచారికి శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వెంకటాచారి తన మూడు దశాబ్దాల సుదీర్ఘ సేవా కాలంలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించి పోలీస్ శాఖలో అందరి మన్ననలు పొందారని కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన నిబద్ధత, సేవా తత్పరత ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి మాత్రమేనని, వ్యక్తిత్వానికి కాదని ఎస్పీ అన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా సమాజానికి సేవ చేసే అవకాశాలు ఎన్నో ఉంటాయని సూచించారు. భవిష్యత్తులో కుటుంబపరంగా లేదా వ్యక్తిగతంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా జిల్లా పోలీస్ కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే తనను నేరుగా సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్.ఐ.) సంతోష్, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, హోంగార్డులు మరియు వెంకటాచారి పాల్గొన్నారు.

# రైతే రాష్ట్రానికి వెన్నెముక.. సంక్షేమానికి ప్రభుత్వం అండగా నిలుస్తుంది: సీఎం రేవంత్ రెడ్డి

**నల్లగొండ,జూలై 10 (అన్వేషనేత్రం ప్రతినిధి) :**



రాష్ట్ర అభివృద్ధికి రైతే మూలస్తంభమని, వ్యవసాయం బలోపేతమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో శుక్రవారం నిర్వహించిన రైతు ఆశీర్వాద సభ'లో ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికేనని సీఎం పేర్కొన్నారు. రైతు భరోసా నిధులను సమయానికి రైతుల ఖాతాల్లో జమ చేస్తూ సాగుకు అవసరమైన ఆర్థిక చేయూత అందిస్తున్నామని చెప్పారు. భూముల వివరాలను మరింత పారదర్శకంగా, సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో డిజిటల్ పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని వివరించారు. వ్యవసాయం లాభసాటిగా మారేలా నీటిపారుదల, విద్యుత్, విత్తనాలు, ఎరువుల సరఫరాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. రైతు కష్టానికి



తగిన గౌరవం, పంటకు తగిన విలువ లభించేలా చర్యలు కొనసాగుతాయని చెప్పారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు కేంద్రబిందువని, వారి కుటుంబాల ఆర్థికాభివృద్ధికి అవసరమైన ప్రతి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు డిజిటల్ పట్టాదారు పాస్‌పుస్తకాలను ముఖ్యమంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వ నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పార్లమెంట్ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, రామసాయం రఘురాం రెడ్డి, బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల నూతన ఎస్ ఐ సి హెచ్. గోపాల్ రెడ్డి

**నేరేడుచర్ల:- జులై 10 అన్వేషనేత్రం**



నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్స్పెక్టర్ సీ హెచ్ గోపాల్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో ఆయన కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా నేరేడుచర్లకు నియమితులై బాధ్యతలు చేపట్టారు బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ స్టేషన్ అధికారులు సిబ్బంది నూతన ఎస్సై కి స్వాగతం పలికారు. ఇది ఇలా ఉండగా నేరేడుచర్ల ఎస్సైగా విధులు నిర్వహించిన సైదిరెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయం (ఎస్పీ ఆఫీస్) కు బదిలీ అయినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

# బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ ప్రతినిధి:- జులై 10 అన్వేషనేత్రం**

కారుణ్య నియామక పత్రాలు అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
రెవెన్యూ శాఖలో ముగ్గురికి ఉద్యోగ అవకాశం
నియామక పత్రాలు అందుకున్న లబ్ధిదారులు

విధి నిర్వహణలో ఉండగా మరణించిన ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పునరుద్ఘాటించారు. రెవెన్యూ శాఖలో కారుణ్య నియామకాల కింద ఎంపికైన ముగ్గురు అభ్యర్థులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.

బాధిత కుటుంబాల్లో వెలుగులు



చనిపోయిన ఉద్యోగుల వారసులకు అర్హతను బట్టి జూనియర్ అసిస్టెంట్లుగా, ఆఫీస్ సబార్డినేట్లుగా నియమిస్తూ ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ పెద్దను కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న వారికి ఈ ఉద్యోగాల ద్వారా భరోసా లభిస్తుందని ఆకాంక్షించారు. బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని అభ్యర్థులకు సూచించారు. ఉద్యోగ అవకాశం కల్పించినందుకు లబ్ధిదారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి, ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అమరవీరుల అసమాన త్యాగాలు మరువలేనివి...



**గరిడేపల్లి:- జులై 10 అన్వేషనేత్రం**


సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అమరుల యాది లో స్ఫూర్తి యాత్ర అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఈరోజు గరిడేపల్లి లోని రాయిని గూడా గ్రామంలోని గొర్ల కాపరుల సంఘం హుజూర్నగర్ డివిజన్ అధ్యక్షులు మాజీ సర్పంచ్ రాచమల్ల రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించింది 30 ఏళ్ల గొర్రెల మేకల పెంపకం దారుల ఉద్యమ ప్రస్థానంలో అమర వీరులు చేసిన అసమాన త్యాగాలు మరవలేనివని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడుత రవీందర్ అన్నారు. శుక్రవారం జనగామ జిల్లా కడివెండి గ్రామంలో ని తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్మారక స్థూపం నుండిప్రారంభమైనది 559,1016 వంటి జీవోలను సాధించిన చరిత్ర జిఎంపిఎస్ కు తగ్గిందన్నారు. చనిపోయిన గొర్రెల కాపరులకు ఇన్సూరెన్స్, వ్యాక్సిన్, గొర్రెల పంపిణీ, వంటి అనేక చట్టాలను సంగం పోరాడి సాధించింది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న నేటికీ గొర్రెల కాపరులకు ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదన్నారు. గొర్రెల మేకల పెంపకం దారులు నిత్యం దొంగల బారిన బడి ప్రాణాలు కోల్పోతూ ఆర్థికంగా నష్టపోతున్నారని కర్ణాటక తరహాలో గొర్రెల కాపర్ల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గొర్రెల పెంపకం దారులకు 7వేల రూపాయలు పించను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొర్రెల కాపర్ల సమస్యలు పరిష్కారం చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరో ఉద్యమాన్ని శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కిల్ల గోపాల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి బొల్లం అశోక్, రాష్ట్ర నాయకులు చల్ల మల్లయ్య, జిల్లెల్ల పెంటయ్య, జి ఎం పి ఎస్ జిల్లా నాయకులు మట్టి పెల్లి సైదులు, పాశం వెంకటనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకుబ్, గ్రామ గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు రాచమల్ల ముత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుంజా వెంకటేశ్వర్లు, వార్డు సభ్యులు రాచమల్ల శ్రీకాంత్, నాయకులుగంట వెంకటేశ్వర్లు, గోపయ్య, రాచమల్ల వెంకన్న, రాచమల్ల రామస్వామి కుటుంబ సభ్యులు సుధాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీసీటీఎన్ఎస్‌లో నిర్లక్ష్యం వద్దు.. కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ, ప్రతి కేసు దర్యాప్తును నిర్లక్ష్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. సీసీటీఎన్ఎస్ నిర్వహణలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అన్ని కేసుల వివరాలు, రికార్డులను నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని ఆదేశించారు. ఎక్కువకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్యతగా తీసుకుని చట్టపరమైన ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టాలని, ఎన్‌డీపీఎస్ చట్టం కింద డ్రగ్స్ విక్రయం, రవాణా, నిల్వ, వినియోగానికి పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించడంతో పాటు మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభదాయకం....


రైతులు ఇతర పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని ఏఎంసీ ఛైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం చిన్నకోడూరులో మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా రైతు పొలంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక నికర ఆదాయం వస్తుందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. మొక్కను ఒక్కసారి నాటి మూడేళ్ల సంరక్షిస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ పంటకు కోతుల బెడద, పందుల బెడద ఉండదన్నారు. తగిన రక్షణ వలయం ఉంటే అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న వంటివి సాగు చేసుకోవచ్చున్నారు. కార్యక్రమంలో ఏఓ జయంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శరాములు, ౦ఎ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, నక్క రాజు, ఉడుతా జయంత్,నాయకులు బత్తిని గణేష్, మంకాళి యాదగిరి, మేడిపల్లి శ్రీకాంత్,గొట్టిపర్తి చందు ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# పేదల ఉపాధికి పెద్దల ఎసరు




మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి పథకం స్థానంలో, వికసిత్ భారత్ – జి– రామ్ జి పథకాన్ని తీవ్ర వ్యతిరేకత మధ్య జులై 1 నుండి మోడీ ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా పేదలను క్రమంగా ఉపాధికి దూరం చేయడం మోడీ ప్రభుత్వ విధానంగా ఉంది. ఈ పథకాన్ని రద్దు చేయాలని రైతు, రైతు కూలీ సంఘాలు దేశవ్యాప్తంగా ఉద్యమ బాట పట్టాయి. ఒక మేరకు ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసి చివరికి రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది. నిధులు పెంచకుండా చేసి ఇప్పుడు ఆ పథకాన్నే రద్దు చేసే విధానాలు అమలు చేస్తున్నది. అందులో భాగమే మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 'వికసిత్ భారత్– జిరామ్ జి (గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవక్ మిషన్ (గ్రామన్)గా పేరు పెట్టింది. దీనికి సంబంధించిన బిల్లును 16 –డిసెంబర్, –25 పార్లమెంట్ లో ప్రవేశపెట్టి ఎటువంటి చర్చ లేకుండానే నిరసనల మధ్య 18– డిసెంబర్, 25న బిల్లును మోడీ ప్రభుత్వం చట్టంగా ఆమోదం పొందింది. ఈ బిల్లులో పంచాయతీల ద్వారా పనులు అమలు, పని దినాలను 100 నుంచి 125 రోజులకు పెంపు, వ్యవసాయ సీజన్‌లో కూలీల కొరత లేకుండా ఉపాధి పనులను 60 రోజుల వరకు తాత్కాలిక నిలిపివేత, వికసిత భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయిలో పనులు, ప్రణాళికలు, వారానికి ఒకసారి కూలి చెల్లింపు, ఎ, బి, సి లు గ్రామపంచాయతీల విభజన, కేంద్రం నిర్ధారించిన పారా మీటర్స్ ఆధారంగా రాష్ట్రాల వారీగా ఉపాధి పనుల కేటాయింపు, కేటాయింపులకు అదనంగా నిధులు ఖర్చు చేస్తే దాన్ని రాష్ట్రాలే భరించడం, ఉపాధి పనుల కేంద్రం 60%, రాష్ట్రం 40% నిధుల కేటాయింపు ఈ బిల్లులో ప్రధాన అంశాలుగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి తగ్గి, నిరుద్యోగం పెరగడం, ఉపాధి కోసం గ్రామీణ పేదలు పట్టణాలకు వలస బాట పట్టటం, ప్రభుత్వం వెడల గ్రామీణ పేదల్లో వ్యతిరేక వ్యక్తం కావడం దృష్టిలో పెట్టుకుని, ఆ వ్యతిరేకతను చల్లార్చేందుకు యుపిఎ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకం తేవడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో నికరమైన ఆదాయ కల్పన, వనరుల ఉత్పాదక, అభివృద్ధి లక్ష్యాలుగా 2005 లో అప్పటి యుపిఎ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకం లక్ష్యంగా ప్రకటించింది. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా యుపిఎ ప్రభుత్వం పథకం పేరు మార్చింది. ఈ పథకం కింద జాబ్ కార్డు పొందిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పిస్తామని చెప్పింది. మోడీ పాలనలో 2024 నాటికి దేశంలో జాబ్ కార్డులు పొందిన కుటుంబాలు 9 కోట్ల, 2 లక్షలుగా ఉన్నాయి. ఉపాధి పథకం ప్రారంభమైన దగ్గర నుంచి ఇప్పటి వరకు కుటుంబాలకు వంద రోజుల పని కల్పించడంలో పాలక ప్రభుత్వాలన్నీ విఫలం అయ్యాయి. ఎన్‌డిఎ ప్రభుత్వం 2024– 25 ఆర్థిక సంవత్సరంలో 40.70 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని లభిస్తే, 2025– 26 ఆర్థిక సంవత్సరంలో 6.74 లక్షల కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని లభించింది. యుపిఎ ప్రభుత్వ పాలనలోనే పథకాన్ని నీరుగార్చే విధానాలు ప్రారంభమై నేడు మోడీ ప్రభుత్వ పాలనలో అది తీవ్రమైంది. అందుకు అనుగుణంగానే పథకానికి నిధుల కేటాయింపులు తగ్గించడం లేదా పెంచకపోవడం జరిగింది. 4 కోట్ల, 57 లక్షల జాబ్‌కార్డులు తొలగించడం చేసింది. 2025 –26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 జాబ్ కార్డులు తొలగించి, 100 రోజులు పని కల్పించడంలో విఫలమైంది. ఈ విషయాన్ని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌవాన్ 9– డిసెంబర్ –2025న పార్లమెంట్ కి తెలిపారు. 2025– 26 ఆర్థిక సంవత్సరంలోనే 18.34 లక్షల జాబ్ కార్డులు తొలగించింది. 2019–20, –2024–25 మధ్య అత్యధికంగా తొలగించబడిన జాబ్ కార్డుల సంఖ్య కోటి, 4 వేల మంది. రాష్ట్రాల వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్ అత్యధికంగా 11 లక్షల జాబ్ కార్డులు తొలగించబడ్డాయి. తెలంగాణలో 3,45,445, ఒడిశాలో 80,896, ఉత్తరప్రదేశ్‌లో 91.48 లక్షలు జాబ్ కార్డులు తొలగించబడ్డాయి. ప్రభుత్వం గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు బడ్జెట్ నిధుల కేటాయింపులు పెంచడం లేదు. 2020–21 వార్షిక బడ్జెట్‌లో 63 వేలు కోట్లు కేటాయించింది. ఆ తర్వాత కొవిడ్ రావడంలో పట్టణాలకు వలస వెళ్లిన ప్రజలందరూ తిరిగి గ్రామాలకు రావడంలో వారికి ఉపాధి సమస్యగా మారడం, మోడీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు రావడంతో, గ్రామీణ జాతీయ ఉపాధి పథకానికి 63 వేల కోట్ల నుంచి 1,11,170 కోట్లకు నిధులు కేటాయింపు జరిగింది. ఆ మరుసటి ఆర్థిక (2022– 23) సంవత్సరం బడ్జెట్ కేటాయింపు మాత్రం 73 వేల కోట్ల కే పరిమితమైంది. 2024 –25 బడ్జెట్‌లో 60 వేల కోట్ల కేటాయించి, ఆ తర్వాత 86 కోట్లుగా ప్రకటించింది. 2025 –26 వార్షిక బడ్జెట్‌లో 89,153.73 కోట్లు ప్రకటించింది. గత బడ్జెట్ కన్నా పెంపుదల 3 వేలు మాత్రమే. దీన్ని పెంపుదల అనలేము. కొవిడ్ సమయంలో తప్ప ఉపాధి పథకానికి నిధుల పెంపుదల జరగలేదు. వికసిత్ భారత్– జి– రామ్– జి పథకంలో ప్రతిపాదించిన సెక్షన్ 5(1) ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏ ప్రాంతాలను నోటిఫై చేస్తుందో, అక్కడ మాత్రమే ఈ పథకం అమలు జరుగుతుంది. పిఒకెలో హక్కుల హననం కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతాల్లో మాత్రమే నైపుణ్యం లేని పని చేయడానికి ముందుకు వచ్చే కుటుంబాలకు 125 రోజులకు తగ్గకుండా గ్యారంటీ పనిని రాష్ట్ర ప్రభుత్వ కల్పిస్తుంది. నోటిఫై చేయని ప్రాంతాల్లో పేద కుటుంబాలకు కొత్త పథకంలో పని లభించదు.

# ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

**దుబాయ్:**

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్–అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసు కున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమా నాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా




ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %–% ముఖ్యంగా సుదూర విమానాల్లో %–% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాం కులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

# తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

**ఇంటర్నెట్ :**

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

## టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్ల పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్ల విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్ల పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

## రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.




అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

**గూగుల్ :**

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చి బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చి ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

## మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

# రైతన్నకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం




.25 లక్షల రైతు కుటుంబాలకు రూ.20,616 కోట్ల రైతు రుణమాఫీ.
.69.39 లక్షల రైతులకు రూ.8,744 కోట్ల రైతు భరోసా జమ యాసంగి సీజన్‌లో 71.05 లక్షల మంది రైతులకు రూ.5,653 కోట్ల సాయం.
.సన్న వడ్లకు రూ.1,954 కోట్ల బోనస్, రైతు బీమాతో వేల కుటుంబాలకు భరోసా..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్.

# వృత్తి గౌరవాన్ని నిలబెట్టుకున్న వారే నిజమైన జర్నలిస్టులు

## -మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్:జులై10



ప్రజల ఆకాంక్షాలకు అనుగుణంగా, నీతి, నిజాయితీ, నిర్భీతితో పనిచేస్తూ, వృత్తి గౌరవాన్ని నిలబెట్టుకునేవారే నిజమైన జర్నలిస్టులని, అలాంటి వారినే సమాజం అక్కున చేర్చుకుంటుందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన కృతజ్ఞత సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో అక్రెడిటేషన్ కార్డులను కొందరు అంగట్లో సరుకుగా మార్చి, దాని విలువ లేకుండా చేసారని, ఈ చర్య వల్ల సమాజంలో దుష్పరిణామాలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ రెడ్డి విచారం వ్యక్తం చేసారు. అక్రెడిటేషన్ అనేది వృత్తి గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. మీడియా రంగాన్ని కలుషితం చేస్తూ అపహాస్యానికి గురిచేస్తున్న వారిని గుర్తించి, వారికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మీడియాలో చోటు చేసుకుంటున్న పరిణామాలను ఆసరగా చేసుకుంటూ, ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టులు సాధించుకున్న సౌకర్యాలను, చట్టాలను రద్దు చేసేస్తుందని, ఆ చర్యలను అడ్డుకోవాలంటే జర్నలిజం వృత్తి నిబద్ధతను మనం నిరూపించుకోవాల్సి ఉంటుందని ఆయన సూచించారు. సామాన్యుల భావప్రకటన స్వేచ్ఛకు సోషల్ మీడియా మంచి వేదిక అయినప్పటికీ, అందులో మంచితో సమానంగా చెడు, కల్పితాలు, అవాస్తవాలు ట్రోల్ అవుతుండడంతో దానికి విలువ లేకుండా పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నేపథ్యంతోనే దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం సవరిస్తూ కఠినమైన నిర్ణయాలను తీసుకోబోతుందని ఆయన అప్రమత్తం చేసారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో వీడియో జర్నలిస్టులు సంఘటితమై బలమైన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఫోటో గ్రఫీ డే మాదిరిగానే వీడియో గ్రఫీ డే ను కూడా నిర్వహించడానికి అకాడమీ యోచిస్తుందన్నారు. ఏఐ ను తట్టుకొని నిలబడే విధంగా వీడియో జర్నలిస్టులకు అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నిర్వహిస్తామని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ, గతంలో ఎన్నడూ లేనివిధంగా వీడియో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి తమ సంఘం కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఆయా మీడియా సంస్థల్లో పనిచేస్తున్న వీడియో జర్నలిస్టులతో పాటు ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు వర్తింపజేసేందుకు తాము నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వీడియో జర్నలిస్టులను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని విరాహత్ అలీ కోరారు. తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరీష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సన్నీ, అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు, రాష్ట్ర అక్రెడిటేషన్ కమిటీ సభ్యులు వనం నాగరాజు, టీయుడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్, తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్.హరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఫ్రీలాన్స్ వీడియో జర్నలిస్టులకు మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అక్రెడిటేషన్ కార్డుల ప్రదానోత్సవం జరిగింది.







# ఇల్లందు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గైడ్లు, బ్యాగులు, స్టేషనరీ పంపిణీ

## విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది

## చైర్మన్ కేతిరెడ్డి శకుంతల రెడ్డి




భద్రాద్రి జిల్లా బ్యూరో, జూలై 10

విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో కేఎల్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని జేబీఎస్--జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. కేఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతల రెడ్డి ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థిని ఎస్.ఎస్. నందిని, ఎనిమిదో తరగతి విద్యార్థి ఎస్.కే. ఆదిత్యలకు గైడ్లు, స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్, స్టేషనరీ సామగ్రి, వాటర్ బాటిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు విద్యకు అడ్డంకి కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కేఎల్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కేతిరెడ్డి శకుంతల రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.

# చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి ప్యానెల్ ఘన విజయం



నల్లగొండ, జులై 10 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :

చర్లపల్లి చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ముషం రవి నేతృత్వంలోని ప్యానెల్ ఘన విజయం సాధించింది. సంఘం అధ్యక్ష పదవికి ముషం రవితండ్రి: సాంబయ్యపోటీ చేయగా, పాలకవర్గ సభ్యులుగా గంజి రమేష్ తండ్రి: బక్కయ్యగంజి రమేష్ తండ్రి: ఈశ్వరయ్య రాపోలు గణేష్ తండ్రి: రంగయ్య శ్రీశైలం చిట్టిప్రోలు రమేష్ తండ్రి: పుల్లయ్య కటకం వెంకటేశ్వర్లు, రాపోలు బిక్షం, రాపోలు శేషమ్మ, గంజి వెంకమ్మ నామినేషన్లు దాఖలు చేశారు. నేడు నిర్వహించిన ఎన్నికల్లో వీరంతా అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు. విజేతలకు ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ముషం రవి మాట్లాడుతూ, చేనేత సహకార సంఘం ద్వారా సభ్యులు, చేనేత కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ పథకాలు, ఇతర ప్రయోజనాలు సకాలంలో అందేలా కృషి చేస్తానని తెలిపారు. విజయోత్సవంలో భాగంగా గెలుపొందిన అభ్యర్థులను అభిమానులు పూలమాలలు వేసి, కుంకుమతో సత్కరించి, స్వీట్లు పంచి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వార్డులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాపోలు శ్రీనివాసులు, రాపోలు శంకర్ వేణుబాబు, గుర్రం నరేందర్, గంజి రమేష చుక్కయ్య గంజి పాండరి, సీహెచ్ కిరణ్, రాజుతో పాటు అభిమానులు పాల్గొన్నారు.

# స్కాన్ అండ్ రిటర్న్ డిజిటల్ ప్లాట్ ఫాం ప్రారంభం



పోగొట్టుకున్న వస్తువులను గుర్తించి యజమానికి చేరవేసే డిజిటల్ ఫ్లాట్ ఫారమ్ రూపొందించడం అభినందనీయం అని మీడియా అకాడమీ ఛైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో సింగరేణి కాలరీస్ రిటైర్డ్ జనరల్ మేనేజర్ శ్రీను జంగావంకర్ రూపొందించిన "ఁఝఖఅనతీవ్బతీఅ.ఱఅ" వెబ్ సైట్ ను లైబ్రరీ సైన్స్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ రిటైర్డ్ ఛైర్మెన్ ప్రొఫెసర్ విశ్వమోహన్ , టీయూడబ్ల్యూజె రాష్ట్ర అధ్యక్షుడు కె విరహత్ అలీ , ఇంటర్ బోర్డు రిటైర్డ్ జాయింట్ సెక్రెటరీ చిలువేరు రఘురాం లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నేటి బిజీ ప్రపంచంలో చాలా మంది తమ పర్సులను , లాగేజ్ బ్యాగులను , స్టడీ సర్టిఫికెట్లను పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఆ వస్తువులు దొరికిన వ్యక్తులు నిజాయితీగా యజమానులకు తిరిగి పంపించాలంటే వివరాలు తెలియక అందించలేకపోతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కోసం శ్రీను జంగావంకర్ ఈ వెబ్ సైట్ ను రూపొందించారని తెలిపారు. ఈ వెబ్ సైట్ లో లాగిన్ అయ్యి మన వివరాలను నమోదు చేసుకుంటే , ఒక క్యూఆర్ కోడ్ వస్తుందని తెలిపారు. ఆ కోడ్ స్టిక్కర్ ను మన వస్తువులకు అంటించుకోవచ్చునని వివరించారు. ఆ వస్తువు ఎవరికైనా దొరికినప్పుడు వారు తమ మొబైల్ గూగుల్ లెన్స్ కెమెరా ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే , ఆ వస్తువు యజమానికి అది ఎక్కడ ఉందో వెంటనే సమాచారం అందించే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సేవ విద్యార్థులు , ఉద్యోగులు , వృద్ధులు , తరుచు ప్రయాణం చేసే వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ వెబ్ సైట్ లో ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేసుకొని , తమ వస్తువులను కాపాడుకోవాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# నేరేడుచర్లలో జాసన్ ఫిట్నెస్ సెంటర్ ప్రారంభం.

## వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి

నేరేడుచర్ల: జులై 10 అన్వేషనేత్రం

యువత ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండాలనే లక్ష్యంతో ఫిట్నెస్ సెంటర్ నిర్వాహకులు రావుల స్వరూప్ ఏర్పాటు చేసిన ,జాసన్ ఫిట్నెస్ సెంటర్ ను మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా సందీప్ రెడ్డి మాట్లాడుతూ యువత వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.డ్రగ్స్, చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఫిట్‌నెస్ పై దృష్టి పెట్టాలన్నారు.ఆధునిక పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ ఫిట్నెస్ సెంటర్ స్థానిక యువతకు ఎంతో ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,రాపోలు నవీన్, ఎస్.కె హుస్సేన్, ఫిలిప్, లంజపల్లి రవి ,స్థానిక ప్రముఖులు, యువకులు, ఫిట్నెస్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.



# తుంగతుర్తి కాంగ్రెస్‌లో విభేదాల పరిష్కారానికి రంగంలోకి జగ్గారెడ్డి

గాంధీభవన్, జులై 10




తుంగతుర్తి కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత విభేదాలను పరిష్కరించేందుకు పార్టీ అధిష్టానం కీలక చర్యలు చేపట్టింది. మందుల సామేల్, చామల వర్గాల మధ్య కొనసాగుతున్న విభేదాల నేపథ్యంలో ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి రంగంలోకి దిగారు. ఈ నేపథ్యంలో నేడు గాంధీభవన్‌లో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కీలక సమావేశం జరగనుంది. ఇరు వర్గాల నాయకులతో విడివిడిగా, అలాగే సంయుక్తంగా చర్చలు జరిపి విభేదాలను చల్లార్చడంతో పాటు పార్టీ బలోపేతానికి అవసరమైన సమన్వయాన్ని తీసుకురావడమే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యంగా తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా, అన్ని వర్గాలతో సత్సంబంధాలు కలిగిన నేతగా పేరున్న జగ్గారెడ్డికి ఈ బాధ్యతను అధిష్టానం అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. విభేదాలను పక్కనబెట్టి పార్టీ ప్రయోజనాల కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసేలా ఆయన సమన్వయం చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తుంగతుర్తి కాంగ్రెస్‌లో నెలకొన్న పరిస్థితులకు తెరదించి, ఐక్యత సందేశాన్ని బలోపేతం చేసే దిశగా జగ్గారెడ్డి చేపట్టిన ఈ చొరవ పార్టీ శ్రేణుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.






దాదాపు 70 లక్షల మంది రైతులకు ఎకరానికి రూ. 6,000 చొప్పున సుమారు రూ. 9,000 కోట్ల రైతు భరోసా నిధులను కేవలం 9 రోజుల్లోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసి మరోసారి రైతుకు అండగా నిలిచిన ప్రజా ప్రభుత్వం.

ఈ విజయాన్ని రైతులతో కలిసి సంబరంగా జరుపుకునేందుకు రైతు ఆశీర్వాద సభ రేపు ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, జగన్నాధపురం గ్రామంలో..!!

శ్రీమతి కొండా సురేఖ గారు
అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు...
మీ ... సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు

# హైదరాబాద్ ఆశాడ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి ..మంత్రి కొండా సురేఖ..!!





పండుగల సందర్భాల్లో హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి యావత్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నది..!!జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాడ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనయితీగా వస్తున్నది...!!భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని, నిండు మనసుతో ప్రభుత్వాన్ని దీవించి, సంతృప్తిగా ఇళ్లకు తిరిగి వెళ్లేలా అన్ని ప్రభుత్వ శాఖలు కలసికట్టుగా పని చేయాలి..!!దైవానికే అంకితమైన శివసత్తులకు బోనాల సమర్పణలో అన్ని శాఖలు సహకరించాలి...!!గోల్కొండ కోటలో జరిగిన జగదాంబికా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో అధికారులకు మంత్రి
శ్రీమతి కొండా సురేఖ దిశా నిర్దేశం...!!అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆషాడ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్ ను ఆవిష్కరించిన మంత్రి
శ్రీమతి కొండా సురేఖ గారు..!!

హైదరాబాద్ లో ప్రతి ఏటా నిర్వహించే ఆశాడ బోనాల ఉత్సవాలు ఇక్కడి గంగా జమున తెహజీబ్ ప్రత్యేకతను చాటుతాయని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాల్లో బోనాల ఉత్సవాల నిర్వహణ, ముస్లిం పండుగల సందర్భాల్లో హిందూ, ముస్లిం సమాజాల పరస్పర సహకారం, వారు ప్రదర్శించే లౌకిక స్ఫూర్తి యావత్ దేశానికి గొప్ప సందేశాన్ని ఇస్తున్నదని మంత్రి అన్నారు..!!ఈ రోజు హైదరాబాద్ లోని గోల్కొండ కోటలోని జగదాంబికా అమ్మవారి దేవస్థానంలో మంత్రి
శ్రీమతి కొండా సురేఖ గారి ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బోనాల ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులకు మంత్రి సురేఖ దిశానిర్దేశం చేశారు...!!

ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యేశ్రీ కౌసర్ మొహియుద్దీన్, దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పోలీస్, ట్రాఫిక్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, జిహెచ్ఎంసి, ఐ అండ్ పి ఆర్ తదితర శాఖలకు చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు...!! ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు గోల్కొండ జగదాంబికా అమ్మవారి చారిత్రక నేపథ్యాన్ని వివరించారు...!! అనంతరం వారు మాట్లాడుతూ, జూలై 16 నుంచి ప్రారంభమయ్యే ఆషాడ బోనాల ఉత్సవాల్లో తొలి బోనం గోల్కొండ జగదాంబికా మహంకాళి అమ్మవారికి సమర్పించడం ఆనయితీగా వస్తున్నదని అన్నారు. జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు జరిగే గోల్కొండ బోనాల ఉత్సవాలకు లక్షలాది మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖలు సంపూర్ణ సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు...!! జూలై 16న లంగర్ హౌస్ కూడలి నుంచి ప్రారంభమయ్యే అమ్మవారి బోనం సమర్పణ, తొట్టెలు రథం ఊరేగింపు, మెట్ల పూజకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి జూలై 16, 19, 23, 26, 30, ఆగష్టు 2,6,9,13 తేదీల్లో నిర్వహించే ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్, పార్కింగ్, క్యూ లైన్లు, బారికేడ్లు, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, అగ్నిమాపక, ప్రత్యేక బస్సులు తదితర ఏర్పాట్లు సమగ్రంగా ఉండాలని స్పష్టం చేశారు...!!దేవాలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి కేంద్రాలు, వైద్య శిబిరాలు, 108 అంబులెన్స్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు ఆదేశించారు...!!

భక్తులకు ఏ చిన్న అసౌకర్యం కలగకుండా గోల్కొండ కోట పరిధిలోని రహదారులు, మెట్లు, విద్యుత్ దీపాలు, హైమాస్ట్ లైట్లు, సూచిక బోర్డులు, షెడ్లు తదితర సౌకర్యాలు ముందుగానే సిద్ధం చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. అలాగే భక్తుల దర్శనం సాఫీగా సాగేందుకు దేవాదాయ శాఖ ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని ఆదేశించారు...!!బోనాల ఉత్సవాలు కొనసాగినన్ని రోజులు పోలీస్ శాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. భక్తుల భద్రత, సౌకర్యాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అనుమానితుల ఫొటోలతోకూడిన వాల్ పోస్టర్లను ప్రదర్శిస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని సూచించారు...!!జిహెచ్ఎంసి కాలపరిమితిని నిర్దేశించుకుని పనులు సకాలంలో పూర్తి చేయాలని మంత్రి నిర్దేశించారు. విద్యుత్ శాఖ కరెంటు వైరింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి హెచ్చరించారు. పరిశుభ్రత విషయంలో రాజీ పడొద్దని సూచించారు. చిన్న పిల్లలు, వృద్ధులు గర్భిణీలు బాలింతల విషయంలో అన్ని శాఖలు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి కొండ సురేఖ ఆదేశించారు...!! దైవానికే అంకితమైన శివసత్తులకు బోనాల సమర్పణ సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సహకరించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. భక్తులు సంతోషంగా అమ్మవారిని దర్శించుకుని, నిండు మనసుతో ప్రభుత్వాన్ని దీవించి, సంతృప్తిగా ఇళ్లకు తిరిగి వెళ్లేలా అన్ని ప్రభుత్వ శాఖలు కలసికట్టుగా పని చేయాలని మంత్రి సురేఖ గారు ఆదేశించారు...!! గోల్కొండ బోనాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే మహోత్సవమని పేర్కొన్న మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అత్యుత్తమ సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాలా కట్టుబడి ఉందని తెలిపారు...!!ఈ సందర్భంగా అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి ఆషాడ బోనాల జాతర పోస్టర్, బ్రోచర్ ను మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు ఆవిష్కరించారు...!! గోల్కొండ జగదాంబికా అమ్మవారి దేవస్థానానికి వచ్చిన మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. మంత్రి సురేఖ గారు ఈ సందర్భంగా అక్కడ నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. జగదాంబికా అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సమృద్ధిగా వర్షాలతో, పాడిపంటలతో పచ్చగా వుండాలని, ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మంత్రి కొండా సురేఖ అమ్మవారిని ప్రార్థించారు...!!

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాజ సెల్ ఇంచార్జిగా డాక్టర్. మడికొండ శ్రీను...



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాజ సెల్ కమిటీలు గ్రామస్థాయి నుండి బలోపేతం చేయుటలో భాగంగా డాక్టర్. మడికొండ శ్రీను గారికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా రాజ సెల్ ఇంచార్జ్ గా భాద్యతలు ఇచ్చినందుకు టిపిసిసి రాజ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే శ్రీ. ఐతీ. కవ్వంపల్లి సత్యనారాయణ గారికి, ఏఐసీసీ రాజ సెల్ జాతీయ కో-ఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర రాజ కార్పొరేషన్ చైర్మన్, రాజ సెల్ మాజీ రాష్ట్ర చైర్మన్ శ్రీ. నాగరిగారి ప్రీతం గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్థాయి నుండి రాజ సెల్ కమిటీలను బలోపేతంచేస్తూ, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళుటకు కృషిచేస్తానన్నారు. డాక్టర్. మడికొండ శ్రీను గారిని ఇంచార్జ్ గా నియమించుటకు సహకరించిన రాష్ట్ర ఐట, సాంకేతిక శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ. దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి, పరకాల శాసన సభ్యులు శ్రీ.రేవూరి ప్రకాష్ రెడ్డి గారికి, జయశంకర్ భూపాలపల్లి శాసన సభ్యులు గౌరవ శ్రీ.గండ్ర సత్యనారాయణ రావు గారికి, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మెన్ శ్రీ. అయిత ప్రకాష్ రెడ్డి గారికి, హనంకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కూడా చైర్మన్ శ్రీ. ఇనగాల వెంకట్రాంరెడ్డి గారికి, బట్టు కరుణాకర్ గారికి, టిపిసిసి ఉపాధ్యక్షులు శ్రీ. దొమ్మటి సాంబయ్య గారికి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ. దుద్దిల్ల శ్రీను బాబు గారికి, టిపిసిసి ఎస్సి ఎస్టి అట్రాసిటీ చైర్మన్, దళిత రత్న శ్రీ. దబ్బేట రమేష్ గారికి, నియమాకంనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం జయశంకర్ భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ. గండ్ర సత్యనారాయణ రావు గారిని, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ. దుద్దిల్ల శ్రీను బాబు గారిని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ. బట్టు కరుణాకర్ గారిని, మాజీ జిల్లా రాజ సెల్ చైర్మన్ దండు రమేష్ గారిని, మున్సిపల్ వైస్ -చైర్మన్ అంబాల శ్రీనివాస్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ గార్లను మర్యాద పూర్వకంగా కలిసి, జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులను కలిసి రాజ సెల్ జిల్లా మరియు మండల, పట్టణ కమిటీల గురుంచి చర్చించారు. డాక్టర్. మడికొండ శ్రీను గారివెంట రాజ, రా అట్రాసిటీ రాష్ట్ర చైర్మన్, దళిత రత్న దబ్బేట రమేష్, కార్యదర్శి పుల్యాల గాంధీ, నాయకులు అల్లూరి నరేష్, ఆకునూరి అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్ష నియామకాల్లో ఎలాంటి మార్పు లేదు... వారే కొనసాగుతారు: తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్.







**సూర్యాపేట జిల్లా:**

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన నియోజకవర్గంలోని తొమ్మిది మండలాల్లో అధ్యక్ష నియామకాల్లో ఎలాంటి మార్పు లేదు... వారే కొనసాగుతారు...కొత్త, పాత అని తేడా లేకుండా అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలి....
మందుల సామేలు ఎవ్వరికి తల వంచడు....నేను ఇక్కడ ఉన్నంతవరకు కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షుల మార్పు అనేది ఉండదు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు కొనసాగుతారు.

లితేదీ: 10-07-2026 శుక్రవారం
లి ఉదయం 10:00 గంటలకులి
అక్కన్నపేట మండలం, జనగామ గ్రామం
మెగా ఆయిల్ పామ్ మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.
లి ఉదయం 10:30 గంటలకులి
హుస్నాబాద్ రూరల్ మండలం, తోటపల్లి గ్రామం
రాజ నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.
లి ఉదయం 11:00 గంటలకులి
హుస్నాబాద్ రూరల్ మండలం, ఉమ్మాపూర్ గ్రామం
ఇంజనీరింగ్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొంటారు.
లి ఉదయం 11:30 గంటలకులి
హుస్నాబాద్ పట్టణం, తిరుమల గార్డెన్స్
మెగా జాబ్ మేళా మరియు టామ్‌కామ్ (టావీ జావీ )శిబిరాన్ని సందర్శించి కార్యక్రమంలో పాల్గొంటారు.
ఇట్లు, మంత్రి క్యాంపు కార్యాలయం హుస్నాబాద్ నియోజకవర్గం







## పేదలకు గొప్ప వరం సీఎం సహాయనిధి

**జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్**

**కామారెడ్డి**

బీబీపేట్,జులై;10 పేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన పెద్దమ్మల అశోక్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కాగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి 52,000 రూపాయల చెక్కును ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు బాధితుని ఇంటికి వెళ్ళి అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో నేరుగా బాదితులకు ఇంటివద్దనే చెక్ అందించాలని నూతన ఒరవడికి షబ్బీర్ అలీ శ్రీకారం చుట్టారని ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు సీఎం సహాయ నిధి చెక్కు గొప్ప వరమని మా ఇంటికే వచ్చి చెక్ అందించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి,కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రొడ్డ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద రాజిరెడ్డి, చింతకుంట రాజు రెడ్డి, రంగు శ్రీనివాస్, చింతర్ల రాజిరెడ్డి,బొంద శివ, శ్యామ్ లాల్ , వడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు





# తెలంగాణ ఎరుకల ఉద్యమకారులను గుర్తించాలి

. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కేశవరావు గారికి విజ్ఞప్తి. తెలంగాణ





ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. కోనేటి నరసింహ విలేకరుల సమావేశంలో లి ఈరోజు హైదరాబాద్ ఎల్బీనగర్ లో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఎల్బీనగర్ అధ్యక్షుడు. ఉంద్రాత రవి ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. దీనికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్.కోనేటి నరసింహ పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందిూూ.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ మాట్లాడుతూ. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కమిటీ. గౌరవనీయులు కేశవరావు గారిని చైర్మన్గా నిర్ణయించడం జరిగినది. ఈ కమిటీ అన్ని కులాలుగా తెలంగాణ ఉద్యమకారులను గుర్తిస్తట్టుగా కమిటీ వేయడం జరిగినది.ఈ కమిటీలు ఎరకల వారికి ప్రాధాన్యత లేకపోవడం ఎరకల వారిని కించపరిచినట్టుగా రాష్ట్ర ఎరుకల ప్రజలు భావిస్తున్నాం . అట్లాగే తెలంగాణ ఉద్యమంలో అన్ని జిల్లాల వారిగా తెలంగాణ ఉద్యమంలో ప్రజా సంఘాల యిుష తోటి ఎరకల సంఘాలు కూడా ఉద్యమకారుల భాగస్వాములై. వంటావార్పు. మెలన్ మార్చ్. మలిదశ. ఉద్యమంలో. రాస్తారోకోలు పోలీసులు లాటి చార్జీలు. లబ్బర్ బ్లోట్లతోటి. ఎరుకల వారు తెలంగాణ ఉద్యమంలో అన్ని జిల్లాల్లో పాల్గొని తెలంగాణ సాధించుకున్నాము. గౌరవనీయులు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ గారు అన్ని జిల్లాలలో ఎరుకల ఉద్యమకారులు గుర్తించి న్యాయం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము. అట్లాగే తెలంగాణ ఏర్పడ్డాక.ఖజ=. మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రభుత్వం ఎరుకల వారిని గుర్తించి. ఎరుకల నాంచారమ్మ జాతరను ప్రభుత్వం చేత జాతర నడిపించినది . నిజాంపేటలో ఎరకల ఆత్మగౌరవం ఎకరం భూమి ఇచ్చి భవనం కట్టించినది. ఎలకల వారికి అన్ని ప్రాంతాలలో రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించినది. అట్లాగే కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు అయినా. కానీ. చేవెళ్ల డిక్లరేషన్లు.ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని 500 కోట్లు కేటాయిస్తామని ప్రకటించినది ఇంతవరకు ఏకలవ్య పాలకవర్గం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు. సీఎం రేవంత్ రెడ్డి గారు తక్షణమే ఏకలవ్య కార్పొరేషన్ పాలకవర్గం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపురం వెంకటేశ్వర్లు ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు ఉంద్రాతి రవి , మహబూబాద్ జిల్లా అధ్యక్షుడు మాదగాని నరేష్. మురళి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు లికోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైదరాబాదు.



బొమ్మలరామారం మండలం ౹ాూజూ చైర్మన్ గా డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం చేసిన సింగర్తి మల్లేశం గారు మరియు పాలకవర్గం. ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రమాణ స్వీకారం చేయించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు..







**నకిరేకల్ నియోజకవర్గం :-**

రామన్నపేట పట్టణానికి చెందిన చేనేత సహకార సంఘానికి ఏకగ్రీవంగా ఎన్నికైన వన్నెం సుధాకర్ గారు మరియు పెండెం వేణుకుమార్ గారు లను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా, చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ చేనేత సహకార సంఘం చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన గుజ్జుర్ యాదగిరి గారిని కూడా శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, చేనేత రంగం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘాల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రతినిధులు చేనేత కార్మికుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి సంఘాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, చేనేత సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం - పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ౠాజూ) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,



ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు హాజరై నూతనంగా నియమితులైన పాలకవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండల పీఏసీఎస్ చైర్మన్గా చీర శ్రీశైలం



గారితో పాటు నూతన పాలకమండలి సభ్యులు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, సహకార సంఘాలు రైతుల అభివృద్ధికి వెన్నెముకలాంటివని అన్నారు. రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ అవసరాలను సకాలంలో అందించడంలో పీఏసీఎస్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,



సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.నూతన పాలకవర్గం రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శకంగా పనిచేయాలని, ప్రతి రైతుకు సహకార సంఘం ద్వారా అందే సేవలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, వ్యవసాయాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సహకార శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.





**నకిరేకల్ పట్టణం :-**

నకిరేకల్ పట్టణంలోని శ్రీ కృష్ణా నర్సింగ్ హోమ్ హాస్పిటల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక స్కానింగ్ మిషన్ను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి రావడం ద్వారా స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు. చిన్నచిన్న పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, నకిరేకల్లోనే అత్యాధునిక స్కానింగ్ సేవలు అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి



యాజమాన్యానికి అభినందనలు తెలియజేసి, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



**నకిరేకల్ నియోజకవర్గం :-**



నకిరేకల్ మండలం గోరెంకలపల్లి గ్రామానికి చెందిన జాజుల శైలజ – ముత్తయ్య గార్ల నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు





పాల్గొని కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, పేద ప్రజలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



**నకిరేకల్ నియోజకవర్గం :-**

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.

1. నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన నిమ్మగోటి సత్యం గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
2. కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామానికి చెందిన మాచర్ల నర్సింహ గారి కుమార్తె మరియు కుమారుడి నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను దీవించారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



**తుంగతుర్తి నియోజకవర్గం**

ఈరోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతు రైతు భరోసా నిధులు 9 రోజులో తొమ్మిది వేల కోట్లు విడుదల చేసిన జవీ రేవంత్ రెడ్డి గారికి తుంగతుర్తి ప్రజల తరుపున ధన్యవాదములు తెలియజేస్తు నేను ఎమ్మెల్యేను అయినా తరువాత తుంగతుర్తి నియోజకవర్గం అంచలంచలుగా డవలప్ చేస్తున్నానని తెలియజేశారు

తుంగతుర్తి శాసనసభ్యులు

గౌరవ శ్రీ మందుల సామేలు గారు

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట



# రజత్ పాటిదార్‌ను జట్టులోకి తీసుకోవాలి

అంతర్జాతీయ టీ20ల్లో వరల్డ్ ఛాంపియన్ టీమిండియా వరుస పరాజయాలను ఎదుర్కొంటుంది. పసికూన ఐర్లాండ్ చేతిలో రెండు టీ20ల సిరీస్‌ను కోల్పోయిన భారత్.. ఇంగ్లండ్ గడ్డపై అదే పేలవ ప్రదర్శనను కొనసాగించింది. నయా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో టీమిండియా నాలుగు మ్యాచ్‌లు ఆడి ఒక్క విజయం సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలోనే టీమ్ కాంబినేషన్‌పై టీమిండియా మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) కెప్టెన్ రజత్ పాటిదార్‌ను భారత టీ20 జట్టులోకి తీసుకోవాలని సూచించాడు. ప్రస్తుత భారత టీ20 జట్టులో సమతుల్యత లోపించిందని, ఆ లోపాన్ని సరిదిద్దేందుకు పటీదార్ సరైన ఎంపికని పఠాన్ పేర్కొన్నాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్‌ను షేర్ చేశాడు.'ప్రస్తుత భారత టీ20 జట్టులో ఎడమచేతి వాటం బ్యాటర్లు ఎక్కువగా ఉన్నారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో సమతుల్యం రావాలంటే కుడిచేతి వాటం కలిగిన రజత్ పాటిదార్‌ను జట్టులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. తదుపరి టీ20 ప్రపంచకప్‌నకు ఇంకా చాలా సమయం అందుబాటులో ఉన్నందున, పటీదార్ లాంటి ప్రతిభావంతుడికి తగిన అవకాశాలు ఇచ్చి పరీక్షించాలి.'అని పఠాన్ సూచించాడు. 32 ఏళ్ల రజత్ పాటిదార్ ఇప్పటివరకు అంతర్జాతీయ టీ20ల్లో అరంగేట్రం చేయకపోయినప్పటికీ.. దేశవాళీ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అతను 106 ఇన్నింగ్స్‌ల్లో 160.08 స్ట్రైక్ రేట్‌తో 3,389 పరుగులు చేశాడు. అంతేకాకుండా.. తన సారథ్యంలో ఆర్‌సీబీకి వరుసగా రెండు టైటిళ్లు అందించాడు. కానీ అతని వయసు ఎక్కువగా ఉందనే కారణంతో సెలెక్టర్లు పట్టించుకోవడం లేదు. కనీసం ఇర్ఫాన్ పఠాన్ సూచనలతోనైనా మేనేజ్‌మెంట్ రజత్ పాటిదార్‌కు అవకాశం ఇస్తుందో లేదో చూడాలి. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో భారత్ 0 1తో వెనుకంజలో ఉంది. తొలి టీ20 వర్షార్పణం కాగా రెండో టీ20లో రవి బిష్ణోయ్ చెత్త బౌలింగ్‌తో ఓటమిపాలైంది. మాంచెస్టర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇరు జట్ల మధ్య మూడో టీ20 మంగళవారం రాత్రి 10 గంటలకు జరగనుంది. వరుస పరాజయాలతో నయా కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌పై ఒత్తిడి పెరుగుతోంది.


## వన్డేల నిడివి తగ్గింపు

# ప్రతిపాదన

### క్రికెట్ క్యాలెండర్‌లో సంచలన మార్పులు

అంతర్జాతీయ క్రికెట్ భవిష్యత్తును కాపాడేందుకు, మూడు ఫార్మాట్లను గాడిలో పెట్టేందుకు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కొన్ని విప్లవాత్మక మార్పులపై కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా వన్డేల నిడివిని తగ్గించడం, సరికొత్త గ్లోబల్ టీ20 ఫ్రాంచైజీ పోటీలను ప్రవేశపెట్టడం, ఆసియా కప్ వంటి ఖండాల వారీ టోర్నమెంట్‌లను పెంచడం, మూడు ఫార్మాట్‌లకు ప్రత్యేక విండోలను కేటాయించడం వంటి కీలక ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. ఐసీసీ నియమించిన అమెరికన్ కన్సల్టింగ్ సంస్థ 'మెకిన్సే' చేపట్టిన వ్యూహాత్మక సమీక్షలో భాగంగా ఈ వినూత్న ఆలోచనలు బయటకు వచ్చాయి. బుధవారం ఎడిన్‌బరోలో జరగనున్న ఐసీసీ వార్షిక సాధారణ సమావేశంలో 12 మంది పూర్తిస్థాయి సభ్యులు ఈ అంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ప్రస్తుతం క్రికెట్ ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందుతున్నప్పటికీ, నిజమైన గ్లోబల్ క్రీడగా మారడంలో సవాళ్లను ఎదుర్కొంటోంది. చిన్న దేశాల్లో క్రీడ విస్తరిస్తున్నా, వారి ఆర్థిక స్థిరత్వంపై నీలినీడలు ముసురుకున్నాయి. మరోవైపు, టీ20ల ధాటికి సంప్రదాయ టెస్టులు, వన్డే ఫార్మాట్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ముఖ్యంగా ద్వైపాక్షిక వన్డే సిరీస్‌లపై ప్రేక్షకులు ఆసక్తి చూపకపోవడంతో, టీ20ల వృద్ధి వల్ల మొదటగా దెబ్బతినేది వన్డే ఫార్మాటేనని మెజారిటీ వాటాదారులు నమ్ముతున్నారు. ఇదే విషయమై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇటీవల మాట్లాడుతూ.. "క్రికెట్ గ్లోబల్ క్రీడగా మారాలన్నా, ఒలింపిక్స్‌లో చేరాలన్నా ఆట నిడివి ఎంత తక్కువగా ఉంటే అంత మేలు. టీ20 క్రికెట్ స్థిరంగా కొనసాగుతుంది కానీ, వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు" అని వ్యాఖ్యానించాడు. ఈ నేపథ్యంలో 50 ఓవర్ల ప్రపంచకప్‌నకు కేవలం 18 నెలల ముందు మాత్రమే వన్డేలు ఆడేలా ఐసీసీ పరిమితులు విధించే అవకాశం ఉందని నివేదికలు చెబుతున్నాయి. దీంతో పాటు, ఐసీసీ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ)ను 2027-2029 ఎడిషన్ నాటికి 12 జట్లకు విస్తరించాలని భావిస్తోంది. ఈ రేసులో ఐర్లాండ్, జింబాబ్వే, ఆఫ్ఘనిస్థాన్ జట్లు నిలిచాయి. అయితే, ప్రస్తుత ఐసీసీ సైకిల్ ముగిసే 2031 వరకు అమల్లో ఉన్న షెడ్యూల్స్ కారణంగా.. ఈ కొత్త మార్పులన్నీ ఆ తర్వాతే పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చే అవకాశం ఉంది.





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# బాలీవుడ్ ఎంట్రీ ఉందంటున్న నందిని రెడ్డి

సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' మంచి వసూళ్లు రాబట్టింది. దీంతో దర్శకురాలు నందినికి బాలీవుడ్ నుంచి అవకాశాలు వస్తున్నాయి. త్వరలో తాను బాలీవుడ్‌లోకి అడుగుపెట్టే అవకాశం ఉందని ఓ ఇంటర్వ్యూలో ఆమె వెల్లడించారు. రెండేళ్లు దిల్లీలో చదువుకున్నా. అప్పుడు చాలా హిందీ సినిమాలు చూసేదాన్ని. మంచి కథ కుదిరితే హిందీలో సినిమా చేస్తా. ఏ భాషలో చెప్పినా అది కథే కదా. త్వరలో ఒక డార్క్ సూపర్ నేచురల్ వెబ్‌సిరీస్ తీయబోతున్నా. అక్టోబర్‌లో షూటింగ్ మొదలుపెడతా. లైట్ హార్టెడ్ సినిమాల తర్వాత ఓటీటీలో కాస్త భిన్నంగా ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. తన తదుపరి ఫిల్మ్ 2027 ప్రారంభంలో ఉంటుందని వెల్లడించారు.

# నవీన్ పోలిశెట్టి సినిమాకు తమిళ దర్శకుడు

ఈ సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు' చిత్రంతో ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించారు హీరో నవీన్ పొలిశెట్టి. ఇది ఆయన కెరీర్‌లో రూ.100కోట్ల వసూళ్లు సాధించిన తొలి సినిమాగా పేరు తెచ్చుకుంది. మైత్రీ మూవీ మేకర్స్ ఆయనతో ఓ సినిమా చేయబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే ఇప్పుడాయన తదుపరి చిత్రం కోసం ఓ తమిళ దర్శకుడితో చేతులు కలుపుతున్నట్లు తెలిసింది. 'సైరన్' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన ఆంటోని భాగ్యరాజ్‌తో తను కలిసి పని చేయనున్నట్లు సమాచారం. దీన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ చిత్రంపై స్పష్టత వచ్చే అవకాశముంది.

## అప్పుడు మహేశ్‌బాబు స్టార్‌డమ్ గురించి తెలియదు

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుకి ఉన్న క్రేజ్ ఎలాంటిదో బాలీవుడ్ స్టార్ బ్యూటీ కృతి సనన్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన సైకలాజికల్ థ్రిల్లర్ ' నేనొక్కడినే' (2014) సినిమాతోనే కృతి సనన్ వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే. ఈ డెబ్యూ మూవీ జ్ఞాపకాలను పంచుకుంటూ, సినిమా ఒప్పుకునే సమయానికి తనకు తెలుగు సినిమాలపై గానీ, మహేష్ బాబు రేంజ్ ఏంటో గానీ పెద్దగా అవగాహన లేదని ఆమె చెప్పారు. తాను హిందీ సినిమాలు చూస్తూ పెరగడం వల్ల మొదట్లో మహేష్ బాబుని కలిసినప్పుడు ఒక నార్మల్ సీనియర్ నటుడిలా చాలా క్యాజువల్‌గా కలిశానని, ఆయనకున్న క్రేజ్ ఏంటో తనకు అప్పుడు తెలియదని అన్నారు. కానీ, ఎప్పుడైతే తాను '1: నేనొక్కడినే' షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టానో, ఆ తర్వాత జరిగిన భారీ ఆడియో లాంచ్ ఈవెంట్‌ను కళ్లారా చూశానో? అప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు రేంజ్, ఆయనకున్న స్టార్‌డమ్, అబిమానుల్లో ఉన్న విపరీతమైన క్రేజ్ ఏంటో తనకు పూర్తిగా అర్థమైందని కృతి సనన్ వివరించారు.





Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434